హరితహారం మొక్కలపై నిర్లక్ష్యం

- మాధవనగర్‌లో అగ్నికి ఆహుతి
- మరికొన్ని నీరందక ఎండిపోయిన వైనం
- పట్టించుకోని అధికారులు

నిజామాబాద్ రూరల్: పచ్చదనం కోసం గత రాష్ట్ర ప్రభుత్వం హరితహారం పథకం కింద మొక్కలను నాటించింది. కానీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో చాలా మొక్కలు చనిపోతున్నాయి. నగర మున్సిపల్ పరిధిలోని 4వ డివిజన్ మాధవనగర్‌లో ప్రధాన రహదారి పక్కన గతంలో అధికారులు మొక్కలు నాటారు. కానీ ఇటీవల కొందరు వ్యక్తులు సమీపంలోని గడ్డికి నిప్పు అంటించగా ఆ వేడికి హరితహారం మొక్కలు చనిపోయాయి. అలాగే పలు మొక్కలకు నీరందక ఎండలకు వాడిపోయాయి.

సంరక్షణ కరువు..

హరతహారం మొక్కల సంరక్షణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. స్థానిక నాయకులు, అధికారులు నిత్యం ట్యాంకర్ ద్వారా మొక్కలకు నీరు పడుతున్నప్పుడు మొక్కలను పరిశీలించి, నాటిని మొక్కలను సంరక్షించేలా ప్రయత్నం చేయాలి.

అలాగే ప్రజలకు మొక్కల సంరక్షణపై అవగాహన కల్పించాలి. కానీ అధికారులు మొక్కల సంరక్షణపై అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించి హరితహారం మొక్కలకు సరిపడా నీరందించి, సంరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.



మాధవనగర్ ప్రధాన రహదారిపై ఎండిపోయిన మొక్కలు

మొక్కలను సంరక్షించాలి..

ప్రస్తుతం ఎండాకాలంలో మొక్కల పెంపకంపై అధికారులు శ్రద్ధ చూపాలి. వాటిని నాటడమే కాకుండా సంరక్షణ బాధ్యతలు చేపట్టాలి. అప్పుడే మొక్కలు వృక్షాలై భావితరాలకు ఆహ్లాదకరమైన వాతావరణంను అందిస్తాయి. అధికారులు, ప్రజలు మొక్కలను సంరక్షించాలి.

–ప్రవీణ్‌కుమార్, నగరవాసి

నిత్యం నీటిని అందిస్తున్నాం..

మాధవనగర్ ప్రధాన రహదారి పక్కన ఉన్న గడ్డికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెడితే ఆ వేడికి హరితహారం మొక్కలు ఎండిపోయాయి. ప్రతిరోజు డివిజన్‌లో మొక్కలకు నీటిని అందిస్తున్నాం. ఇకనుంచి మొక్కల సంరక్షణ బాధ్యతగా తీసుకొని చర్యలు తీసుకుంటాం.

– ప్రమోద్, 4వ డివిజన్ కార్పొరేటర్

క్లుప్తంగా

ప్రభుత్వ పాఠశాలను కాపాడుకుందాం



సిరికొండ: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు తగ్గిపోయి మూతపడే స్థితికి రావడంతో బడిని కాపాడుకుందామని గ్రామస్తులు తీర్మానించారు. గ్రామంలోని పిల్లలు ప్రయివేటు పాఠశాలలకు వెళుతుండటంతో ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య అరవై వరకు మాత్రమే ఉంది. ఈ విషయమై ఉపాధ్యాయులు వీడీసీకి వివరించారు. ఈక్రమంలో శుక్రవారం పాఠశాల ఆవరణలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు సమావేశం నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. విద్యార్థులను ప్రయివేటు పాఠశాలలకు పంపవద్దని, వారిని పంపకుండా ఆయా కుల సంఘాలు బాధ్యత తీసుకోవాలని తీర్మానించారు. ప్రయివేటు బడులకు విద్యార్థులను పంపితే, వారి కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు నిలిపివేసేలా చూడాలని నిర్ణయించారు.

బాలల హక్కులపై అవగాహన ఉండాలి



ధర్పల్లి: ప్రతి ఒక్కరూ బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ బుజ్జి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం మహిళ శిశు సంక్షేమ శాఖ, బాల రక్షాభవన్ ఆధ్వర్యంలో మహిళలకు, కిశోర బాలికలకు చిత్ర ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. బుజ్జి మాట్లాడుతూ.. బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఆడపిల్లలను రక్షించడం, చదివించడం వల్ల సమాజంలో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు. పరిసరాల శుభ్రతతోపాటు గుడ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించారు. బాల రక్షక్ సిబ్బంది జ్యోత్స్న, స్రవంతి పాల్గొన్నారు.

ధర్పల్లి ఆస్పత్రి తరలింపు



ధర్పల్లి: ధర్పల్లి సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)ను గ్రామంలోని బీసీ హాస్టల్ భవనంలోకి తాత్కాలికంగా మార్చినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ శివ శంకర్ శుక్రవారం తెలిపారు. ధర్పల్లి ప్రభుత్వ ఆస్పత్రి 30 పడకల నుంచి వంద పడకల ఆస్పత్రికి అప్‌గ్రేడ్ కావడంతో పాత భవనాన్ని కూల్చివేసి, నిర్మాణం చేపట్టడంతో వైద్య సేవలకు అంతరాయం కలగకుండా తాత్కాలికంగా మార్చినట్లు ఆయన పేర్కొన్నారు. మెడికల్ ఆఫీసర్ సుశాంత్‌రెడ్డి, సిబ్బంది నారాయణ కృష్ణా, రమేష్, వాజిద్, నరేందర్ పాల్గొన్నారు.

ఎంపీ అర్వింద్‌కు మున్నూరుకాపుల మద్దతు



నిజామాబాద్‌నాగారం: బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌కు మున్నూరుకాపుల సంపూర్ణ మద్దతు ఉంటుందని మున్నూరుకాపు యువత రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్ అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. నిజామాబాద్ పార్లమెంట్ నుంచి రెండోసారి 2లక్షల మెజారిటీతో అర్వింద్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.మున్నూరు కాపులు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలన్నారు. సంఘ ప్రతినిధులు మహేందర్, బొంగురాల రాజేష్, ఇమ్మడిశెట్టి మోహన్, చీరంజి తిరుపతి, శ్రీను పాల్గొన్నారు.

బాజిరెడ్డికి రజక సంఘం..



డిచ్‌పల్లి: బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు నిజామాబాద్ నగరంలోని వివిధ రజక కులసంఘాల ప్రతినిధులు తమ మద్దతు ప్రకటించారు. ఈమేరకు ఏకగ్రీవ తీర్మాణాన్ని వారు శుక్రవారం బాజిరెడ్డి గోవర్ధన్‌కు అందజేశారు. ఎన్నికల్లో బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు తెలిపారు. నాయకులు లింగంపల్లి లక్ష్మణ్, ఎస్ నీలం, మధు, శ్రీనివాస్, సీహెచ్ కిషన్, నర్సింగరావు, గంగాధర్, శ్యామ్ కుమార్, పినరేందర్, కల్దుర్కి శంకర్, సుమన్, రాము, గణేష్, సాయినాథ్ పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్



ధర్పల్లి: మండలంలోని కొటాల్‌పల్లి, దుబ్బాక్, గోవిందపల్లి, హొన్నాజీపేట్ గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ నేతలు గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కూలీలతో మాట్లాడారు. పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. నాయకులు బాలరాజ్, చెలిమెల నర్సయ్య, భగవాన్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, గంగారెడ్డి పాల్గొన్నారు.



ఖలీల్‌వాడి: నగరంలోని ఎల్లమ్మ గుట్టలో శుక్రవారం కాంగ్రెస్ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డికి ఓటు వేయాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు వైశాక్షి సంతోష్, నాయకులు రేహా, కృష్ణ, ప్రతిభ, భావన, లావణ్య, శ్రీనివాస్ ఉన్నారు.



సిరికొండ: మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డికి మద్దతుగా పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ జరుపుల గోవింద్, పార్టీ నేతలు ప్రచారం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో గిరిజనుల మద్దతు కాంగ్రెస్ పార్టీకేనని తెలిపారు. ఎన్నికల్లో ప్రజలు జీవన్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ మాన్‌సింగ్, ఆసిఫ్, లింగారెడ్డి, చందర్‌నాయక్, సంజీవ్, భాస్కర్‌రెడ్డి, శోభన్, గౌస్, ముషీర్, చింటు, హర్షత్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమికి మద్దతుగా సీపీఐఎంఎల్..

ఖలీల్‌వాడి: నగరంలో శుక్రవారం ఇండియా కూటమి అభ్యర్థి జీవన్‌రెడ్డికి మద్దతుగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా

పొలిటికల్ కార్నర్

ప్రచార పర్వం



కూటమి అభ్యర్థిని గెలిపించాలని వారు ప్రజలను కోరారు. నాయకులు నీలం సాయిబాబా, జన్నారపు రాజేశ్వర్, జెల్ల మురళి, రమేష్, భాస్కర్, రాజు పాల్గొన్నారు.



సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలో శుక్రవారం ఇండియా కూటమి అభ్యర్థి జీవన్‌రెడ్డికి మద్దతుగా సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు మతోన్మాద బీజేపీని ఓడించాలని కోరారు. జిల్లా సహాయ కార్యదర్శి దాసు, సూర్యశివాజీ, బాలయ్య, భూమేష్, గులాం హుస్సేన్, సంజీవ్, గంగాధర్, పద్మ, వెంకటి, కృష్ణ, నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం



సిరికొండ: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని ప్రజలను వారు కోరారు. ఎంపీపీ సంగీతరాజేందర్, పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, గంగారెడ్డి, పిలిప్, సంతోష్‌రెడ్డి, రాజారెడ్డి, బడాల సంతోష్, ప్రకాష్, బాలరాజు, కిషన్, సుభాష్, అన్నం నారాయణ, నర్సారెడ్డి, రమేష్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



డిచ్‌పల్లి: మండలంలోని కమలాపూర్, బీబీపూర్, బీబీపూర్ తండా, డిచ్‌పల్లి ఖిల్లా గ్రామం, డిచ్‌పల్లి రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో శుక్రవారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు దాసరి లక్ష్మీనర్సయ్య, శక్కరికొండ కృష్ణ, సాయిలు, నీరడి పద్మారావు, నడిపన్న, సుందర్, ఒడ్డెం నర్సయ్య, గుడాల లింగం, శంకర్, నయీమ్, పైజల్ పాషా, యూసుఫ్, గంగాధర్, అంజయ్య, గిరి, బాలేకర్ ప్రవీణ్, సుదామ్, పాషా, బక్కన్న పాల్గొన్నారు.

నరేంద్ర మోదీతోనే దేశానికి రక్ష

మోపాల్: దేశానికి నరేంద్ర మోదీతోనే రక్ష అని, ఆయనను మూడోసారి ప్రధానిగా చేసేందుకు ప్రతి హిందువు కమలం పువ్వు గుర్తుకు ఓటేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి పేర్కొన్నారు. మండలంలోని బైరాపూర్, కాల్పోల్‌లో శుక్రవారం ఆయన ఇంటింటికీ ప్రచారం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు ద్యాప రవి, నాయకులు సరిచంద్, నరేందర్, అరవింద్, శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సిరికొండ: మండలంలోని కొండూర్ గ్రామంలో శుక్రవారం బీజేపీ జిల్లా కార్యదర్శి నక్క రాజేశ్వర్ ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీని గెలిపించాలని కోరారు. మండలాధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, రామస్వామి, లింబాద్రి, రంజిత్‌రెడ్డి, సాయాగౌడ్, విజేందర్, తరుణ్, మహిపాల్, వినోద్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి మద్దతుగా ఎమ్మార్పీఎస్..



నిజామాబాద్‌నాగారం: నగరంలో శుక్రవారం బీజేపీ అభ్యర్థి ఎంపీ అర్వింద్‌కు మద్దతుగా ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. మాదిగలు పెద్ద ఎత్తున బీజేపీకి ఓట్లువేయాలని ఇంటింటికీ స్టిక్కర్లు అంటిస్తూ ప్రచారం చేశారు. నాయకులు సరికేల పోశెట్టి, పెద్దిగారి మహేష్, శీలం యాదగిరి, గిరి, రవీందర్ ఉన్నారు.

గంగపుత్రుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- బీజేపీ అన్ని వర్గాలను మోసం చేసింది
- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న భూపతిరెడ్డి

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): గంగ పుత్రుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కేఎస్‌ఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం జిల్లా గంగపుత్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లోని గంగపుత్రులందరికీ వృత్తిరీత్యా ఎదురయ్యే ఇబ్బందులు పరిష్కారిస్తామన్నారు. మీ అందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కస్పా శ్రీనివాస్, కాంగ్రెస్ ఫిషరీస్ జిల్లా చైర్మన్ బొర్గాం శ్రీనివాస్, నాయకులు బాలయ్య, భాస్కర్, దాసు, శ్రీనివాస్, సాయరెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

యానంపల్లిలో కార్నర్ మీటింగ్..

ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి మండలంలోని యానంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్నివర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతాయని ఎమ్మెల్యే అన్నారు. కేంద్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీజేపీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉపాధిహామీ కూలీ రూ.400 లకు పెంచుతామన్నారు. ఎన్నికల్లో ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ టీపీసీసీ డెలిగేట్ చంద్రశేఖర్‌గౌడ్, మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్, సొసైటీ చైర్మన్ రాంచందర్‌గౌడ్, నాయకులు దాసరి గణేష్, మోహన్‌దాస్, సత్యనారాయణగౌడ్, రమేష్‌గౌడ్, ప్రసాద్, పులి వెంకటేశ్వరరావు, అంబర్‌సింగ్, ఎంపీటీసీలు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలి





సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్.. మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

నిజామాబాద్‌నాగారం: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా అన్నారు. నగరంలో శుక్రవారం వారు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. అనంతరం కోటగల్లీలోని గోనెరెడ్డి కల్యాణ మండపం సమావేశం నిర్వహించి, మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ విద్రోహ శక్తులను ఓడించడమే లక్ష్యంగా ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. పసుపు బోర్డు తెచ్చేది లేదని, అరవింద్ గెలిచేది లేదన్నారు. రుణమాఫీ అయ్యేది లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచేది లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలలకే తెలంగాణను ఆగం చేశారన్నారు. మేయర్ నీతుకిరణ్, సిర్ప రాజు, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, సుజిత్‌సింగ్ ఠాగూర్, సత్యప్రకాష్, రవి చందర్, కార్పొరేటర్ ధర్మపురి, చింతకాయల రాజు, తుమ్మ నాగభూషణం, సాప మోహన్ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బాజిరెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి అన్నారు. నగరంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. బీజేపీ సర్వేలో కూడా బాజిరెడ్డి గెలుస్తున్నాడన్నారు. ప్రచారంలో ఇప్పటికే బీఆర్ఎస్ ముందు వరుసలో ఉందన్నారు. కాంగ్రెస్ పాలనలో గుండా రాజ్యం నడుస్తుందన్నారు. పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ, ఎన్నికల్లో తన గెలుపు ఖాయమన్నారు. అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా, ఫాతిమా, మేయర్ నీతూకిరణ్, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రిజర్వేషన్లు కొనసాగాలంటే కాంగ్రెస్ రావాలి



డిచ్‌పల్లిలో మాట్లాడుతున్న బెల్లయ్య నాయక్

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తివేయడం ఖాయమని, రిజర్వేషన్లు కాపాడుకోవాలంటే కాంగ్రెస్ రావాలని పార్టీ గిరిజన ఆదివాసీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బెల్లయ్య నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని కేఎస్ఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ గిరిజనుల మధ్య చిచ్చు పెడుతుందని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ కేవలం కార్పొరేట్ వ్యాపారులకు మాత్రమే పనులు చేస్తున్నాడని, పేద ప్రజలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఏటా రెండు లక్షల ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేశారన్నారు. కేంద్రంలో ఈసారి కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలందరూ కాంగ్రెస్‌కు ఓట్లు వేసి, పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాలన్నారు. నాయకులు తారచంద్ నాయక్, యాదగిరి, మంధ్యా, బల్‌రాం, అంబర్‌సింగ్, రాణాప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,800	వెండి (కిలో)	86,000
22 క్యారెట్స్	67,200	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	25	50
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	50	70	గోబిపువ్వు	30	50
వంకాయ	30	60	బీట్‌రూట్	25	50
పాలకూర	25	50	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	40	60
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	50	75
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ప్రతినిధి-2 (తెలుగు)-10.45, 4.30, 10.30 కృష్ణమ్మ(తెలుగు)- 1.35, ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు)-7.30
స్క్రీన్-2	ఆ ఒక్కటీ అడక్కు(తెలుగు)- 1.40 బాక్(తెలుగు)- 4.30 కృష్ణమ్మ(తెలుగు)-7.30, 10.30
స్క్రీన్-3	కింగ్‌డమ్ ఆఫ్ ద ప్లానెట్ ఆఫ్‌ది ఏప్స్ (ఇంగ్లీష్)-10.50, కింగ్‌డమ్ ఆఫ్ ద ప్లానెట్ ఆఫ్‌ది ఏప్స్ (తెలుగు)- 1.45,4.40,7.30,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	బాక్ (తెలుగు) - 4.35, కృష్ణమ్మ (తెలుగు) - 1.40, 7.45, 10.40
స్క్రీన్-2	కృష్ణమ్మ (తెలుగు) - 11.00, 1.50, 7.20, 10.10, ప్రతినిధి-2 (తెలుగు)-4.40
స్క్రీన్-3	శ్రీకాంత్ (హిందీ)- 10.25, 1.25, 7.20, 10.20 ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు)-4.25
స్క్రీన్-4	ప్రతినిధి-2(తెలుగు)-10.40, 7.35, 10.30, ఆ ఒక్కటీ అడక్కు(తెలుగు)- 1.35, ప్రసన్నవదనం(తెలుగు)-4.30
దేవి	టిల్లు స్క్వేర్(తెలుగు)-11.15,2.15 ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు)-6.15,9.15
నటరాజ్	కింగ్ డమ్ ఆఫ్‌ద ప్లానెట్ ఆఫ్‌ది ఏప్స్(తెలుగు)
లలితామహల్	ప్రతినిధి-2(తెలుగు)
విజయ్	కృష్ణమ్మ (తెలుగు)

సంక్షిప్తం

సన్మానం



నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ మెడికల్ కాలేజీ అనెస్థీసియా హెచ్‌వోడీ కిరణ్ మాదాల ఇటీవల టీచింగ్ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయనను జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు రామచందర్ గైక్వాడ్ సన్మానించారు. సునీల్ కుమార్, విజయ భాస్కర్ ఉన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని సుభాష్‌నగర్‌లో గల ధ్యాన కేంద్రంలో విద్యార్థులకు నిర్వహించిన వేసవి యోగా తరగతులు శుక్రవారం ముగిశాయి. ఈసందర్భంగా ధ్యాన కేంద్ర అధ్యక్షుడు రామచంద్ర రావు విద్యార్థులకు సర్టిఫికెట్‌లను అందజేశారు.

నూతన కార్ల ఆవిష్కరణ



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని వరుణ్‌మోటార్స్‌లో శుక్రవారం మారుతి సుజికీ సంస్థ నెక్స్ట్ జెన్ స్విఫ్ట్ నూతన కారును జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర్‌రావు ఆవిష్కరించారు.జనరల్ మేనేజర్ రమణా మాట్లాడుతూ.. ఈ కార్లలో 25.75 కి.మీటర్ల మెరుగైన ఇంధన సదుపాయం ఉందన్నారు. ఆరు ఎయిర్‌బ్యాగ్స్‌లు ఉన్నాయన్నారు. కారు ప్రారంభం ధర రూ.6.48 లక్షల నుంచి రూ.9.64 లక్షల వరకు ఉంటుందన్నారు. ఏజీఎం సేల్స్ మేనేజర్ ఆశోక్, సిబ్బంది ఉన్నారు.

నియామకం

నిజామాబాద్‌నాగారం: జిల్లా పద్మశాలి సంఘం సోషల్ మీడియా కమిటీ కన్వీనర్‌గా సిరిగాధ ప్రసాద్ నియమితులయ్యారు. ఈమేరకు శుక్రవారం నగరంలోని జిల్లా సంఘ భవనంలో ఆయనకు జిల్లా గౌరవాధ్యక్షుడు దీకొండ యాదగిరి నియామకపత్రాన్ని అందజేశారు. సంఘ ప్రతినిధులు పుల్గం హన్మాండ్లు, అవదూత దశరథం తదితరులున్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



సిరికొండ: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పార్టీల నాయకులు, కుల సంఘాల సభ్యులు శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పార్టీ కండువాలు కప్పి, కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. నాయకులు వెల్మ భాస్కర్‌రెడ్డి, ఆకుల జగన్, గౌస్, బుచ్చన్న, ఎల్లయ్య, ఫారూఖ్, సాయారెడ్డి, బాబుప్రసాద్, లింబాద్రి, జాఫర్, దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీది రైతు వ్యతిరేక పాలన

ఖలీల్‌వాడి: కేంద్రంలోని బీజేపీది రైతు వ్యతిరేక పాలన అని ఎస్‌కేఎం రాష్ట్ర కన్వీనర్ ప్రభాకర్ అన్నారు. నగరంలోని కిసాన్ మోర్చా జిల్లా కమిటీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో రైతులు, రైతు కూలీలు బీజేపీని ఓడించాలనే భావనతో ఉన్నారన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

ఆలయ ద్వాదశ వార్షికోత్సవాలు ప్రారంభం



డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో గల వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ద్వాదశ వార్షికోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో అర్చకులు ప్రత్యేక పూజలు, హోమాలు, సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. బ్రహ్మశ్రీ వేలేటి పశుపతి శర్మ, బ్రహ్మశ్రీ ఉమామహేశ్వర శర్మ, ప్రధానర్చకులు రాహుల్ త్రిపాఠి, ఆలయ కమిటీ చైర్మన్ రావుల బ్రహ్మనందం, సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా బసవేశ్వర మహారాజ్ జయంతి



సుభాష్‌నగర్: నగరంలోని నాందేవ్‌వాడలో గల శివాజీచౌక్‌లో శుక్రవారం వీర శైవ లింగాయత్ సంఘం దుబ్బ ఆధ్వర్యంలో మహాత్మా బసవేశ్వర మహారాజ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బసవేశ్వర చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సంఘ నగర కార్యవాహ అరుగుల సత్యం ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. వీరశైవ లింగాయత్ సమాజంతోపాటు కులాలకతీతంగా ప్రజల పక్షాన పోరాటం చేసిన వీరుడు బసవేశ్వర మహారాజ్ అని కొనియాడారు. అనంతరం ఆయన చరిత్రను ప్రజలకు వివరించారు. సంఘ ప్రతినిధులు సంగం అప్ప, చంద్రకాంతప్ప, నందప్ప, ప్రభాకరప్ప, గజానంద్ అప్ప, బాబు అప్ప, వీహెచ్‌పీ, హిందూ వాహిని నాయకులు లీలా సురేష్, అనిల్ కదం, దాత్రిక రమేష్, శ్రీకాంత్, బినయ్, శైలేష్ పాల్గొన్నారు.